

నేడు పులివెందులకు వై.ఎస్.జగన్ రాక

-మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటన



ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా కడపకు చేరుకుంటారు. రోడ్డు మార్గాన బయలుదేరి పులివెందులలోని తన నివాసానికి చేరుకుంటారు. శని, ఆదివారాల్లో జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు. సెప్టెంబర్ 2న ఇడుపులపాయలో తన తండ్రి వై.ఎస్.రాజశేఖరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

ఏకీకృత పెన్షన్ విధానం అమలు తగదు

- నిరసన ప్రదర్శనలో యుటిఎఫ్ నాయకులు



కడప : వర్షంలో డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) పథకం అమలు తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దానిని అంగీకరించే ప్రశ్నే లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల అసంబద్ధ పని సర్దుబాటు విధానాన్ని నిరసిస్తూ డిఇఒ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్‌పిఎస్ పేరును యుపిఎస్‌గా మార్చిందని ఆరోపించారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని యుపిఎస్ పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ఇందులో ప్రస్తావించకపోవడం, పైగా ఈ పథకం అమలు ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగి ఉందన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా సర్వీసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమకు ఆమోదయోగ్యమని వారు పేర్కొన్నారు. యుపిఎస్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ అష్యూర్డ్ పెన్షన్ స్కీమ్ కాపీ అని, నూతన పెన్షన్ పథకం సంస్కరణకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వారు పేర్కొన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పూర్తిగా పునరుద్ధరిడమే ఏకైక పరిష్కారమని వారు తెలిపారు. పాత పెన్షన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని వారు హెచ్చ రించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు అసం బద్ధంగా ఉందని వారు ఆరోపించారు. ఉపాధ్యాయ సంఘాల సూచనలను అమలు చేయకుండా ఇష్టానురాజ్యంగా వ్యవహరించడం తగదన్నారు. పని సర్దుబాటు ప్రక్రియను మండల పరిధి వరకే పరిమితం చేయాలని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.చంద్రశేఖర్, గాజులపల్లె గోపీనాథ్, డి.కృష్ణారెడ్డి, ఎం.సి.నాగన్న పాల్గొన్నారు. **బద్వేలు :** శుక్రవారం సాయంత్రం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్‌డిఒ కార్యాలయ సూపరింటెంట్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండలం అధ్యక్షుడు వీరదాసరి క్రిస్టఫర్ యుటిఎఫ్ బద్వేలు మండల సహాధ్యక్షుడు ఎం.నరేష్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, గోపవరం మండల ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.పవన్ కుమార్, ఎస్.మస్తాన్ వలి, కె.ఈశ్వరయ్య, ఎం.శివకుమార్, టి.పెంచలయ్య, ఓబయ్య, నాగరాజు పాల్గొన్నారు.

కర్నూలుపై అనంతపురం జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్-23 మల్టీ డే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కెఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై 4 వికెట్ల తేడాతో అనంతపురం జట్టు ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 182 పరుగులు చేసింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 199 పరుగులు చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 206 పరుగులు చేసింది. మూడు వికెట్ల రాష్ట్రానికి 84 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు రెండవ ఇన్నింగ్స్ లో 47.0 ఓవర్లలో ఆర్ వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసి 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఆ జట్టులోని రోహిత్ రోషన్ 103 పరుగులు సెంచరీ చేసి నాటౌట్ గా నిలిచాడు. మహేంద్ర రెడ్డి 33 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని సబ్జాన్ భాష 3, సుశాంత్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు. వై.ఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో చిత్తూరు, నెల్లూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 280 పరుగులు చేసింది. నాలుగు వికెట్ల నష్టానికి 420 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 103.5 ఓవర్లలో 451 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని చరణ్ అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శించి 125 పరుగులు (సెంచరీ) చేశాడు. నెల్లూరు జట్టులోని భార్గవ్ 4, నారాయణ 4 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన నెల్లూరు జట్టు రెండవ ఆట ముగిసే సమయానికి 48.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 246 పరుగులు చేసింది. ఆ జట్టులోని షేక్ అబ్బాస్ 69, ఎస్.కె బాజీ 91 (నాట్ అవుట్) పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని అచ్యుతానంద 2 వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

రేపటి నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి -కడప అర్బన్ : నగరంలోని పటేల్ రోడ్డులో ఉన్న మిత్ర యోగా సెంటర్‌లో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 30 రోజుల పాటు యోగా శిక్షణ కొత్త బ్యాచ్ ను ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ కె. కల్పన, డాక్టర్ ఆర్. రంగనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బీపీ,డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్,ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్, సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మూడవ బ్యాచ్ ఉంటుందని తెలిపారు. వివరాలకు 9848861206, 7013238986లలో సంప్రదించాలన్నారు.

సర్దుబాటును నిలిపేయడం శోచనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్ : హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పైగా ఎక్కువ మంది ఉపాధ్యాయులు విరమణ చేయడంతో సబ్జెక్టు బోధన నిలిచిపోయే పరిస్థితి ఉందని, హైస్కూల్ ప్లస్ పాఠశాలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలకు మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటును నిలిపివేయడం శోచనీయమని తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలి తప్ప, రకరకాల కారణాలు చూపి నిలిపివేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. బద్వేల్ హై స్కూల్ ప్లస్‌లో ఐదు గురు ఉపాధ్యాయులు విరమణ పొందారని, ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాదికి కంటే విద్యార్థుల సంఖ్య పెరగడమే కాక ముగ్గురు ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేశారని తెలిపారు. ఆ స్థానాల్లో భర్తీ చేయక, ఉద్యోగోన్నతులు ఇవ్వక, ఉపాధ్యాయులను సర్దుబాటు చేయక సబ్జెక్టు బోధన కుంటు పడుతుందని పేర్కొన్నారు.హైస్కూల్ ప్లస్ పాఠశాలకు కూడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని తెలిపారు.

అస్తవ్యస్తంగా పని సర్దుబాటు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు : రాష్ట్రవ్యాప్తంగా పనిసర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరైందని కాదని ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందిళ్ల సుబ్బరాజు యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పనిసర్దుబాటులో సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వకుండా 'కచ్చితంగా ఈ స్కూలే తీసుకోవాలి' అని బలవంతంగా ఉపాధ్యాయులను పంపిస్తున్నారని ఇలా చేయడం సరికాదన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ప్రకటించి అలాగే ఎక్కడైతే అవసరముందో వాటి ఖాళీలను కూడాపూర్తిగ చూపించి సీనియార్టీ ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలన్నారు.

'స్పిరిట్ ' విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-కడప సిటీ



విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

రిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం నగరంలోని స్పిరిట్ కళాశాల విద్యా ర్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సురేఖ, సూపరింటెండెంట్ డాక్టర్ రమావేవి, హెచ్‌ఒడి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సిఎల్‌ఒఎస్ ఆవశ్యకతను వివరించారు. వ్యక్తికి గుండెనొప్పి వచ్చిన సమయంలో సిఆర్‌పి ఎలా చేయాలో విద్యార్థులతో స్వయంగా చేసి చూపిం చారు. ప్రస్తుత జీవన వ్యవస్థలో ఎలాంటి వారికైనా ఎప్పుడైనా హఠాత్తుగా గుండె ఆగిపోయే ప్రమాదముందని, ఆ సమయంలో ఎలా స్పందించాలని, వారిని 3 నుంచి 5 నిమిషాల వ్యవధిలో రక్షించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ వర సుబ్రమణ్యం, డాక్టర్ రిజ్వాన్, స్పిరిట్ కళాశాల ప్రిన్సిపల్ రవింద్రరెడ్డి, ఇన్‌స్టిట్యూషనల్ హెడ్ శ్రీకాంత్‌రెడ్డి, 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కను బాధ్యతగా సంరక్షించాలి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి



మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం యోగివేమన విశ్వ విద్యాలయం ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం-2024 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వ హించామని తెలిపారు. పూర్వం వన సంపద ఎంతో ఉండేదని, ప్రస్తుతం వన సంరక్షణ లేకుండా పోతోందని చెప్పారు. ఈ సంవత్సరం అమ్మ పేరు మీద మొక్కను నాటాలని, సుజలం, శుఫలాం, మలయాజ శీతలం, సస్యశ్యామలం అన్న మాటకు వివరిస్తూ, భరతమాతకు, తెలుగు తల్లికి నమస్కారం చేసిన వారమవుతామని అన్నారు. వాతా వరణంలో సమతుల్యం లేనప్పుడు ఏకైక మార్గం మొక్కలు నాటడం అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని చెప్పారు. ఏదో ఒక సందర్భం సమయాన్నిబట్టి మొక్కలు నాటి, రక్షించాలన్నారు. వన సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ఏర్పాటు చేయా లని అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 8 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెట ్టకున్నామని, పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం లో అమ్మ పేరుపై మొక్కలు నాటు తున్నారని పేర్కొన్నారు. ఇది ఎంతో సంతోషించదగ్గ విషయ మన్నారు. జమ్మలమడుగు, మైదుకూరు, కమ లాపురం ఎమ్మెల్యేలు మాట్లాడారు. తొలుత యోగి వేమన విశ్వవిద్యాలయం ఆవరణలో మొక్క లు నాటారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వైవీ యూ విసి కె. కృష్ణారెడ్డి, నాయకులు భూపేష్ రెడ్డి, సుం కర శ్రీనివాస్, లక్ష్మీ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, వైవీయూ రిజిస్ట్రార్ రఘునాథ రెడ్డి, డిఎఫ్ఒ నాగార్జున రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఒ గురు ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట :** పర్యావరణ సమతుల్య పచ్చదనాన్ని పెంచాలని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ ఎవిఎస్-ఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అంబే ద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో ఎస్‌సిసెల్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ విజయ్, అధ్యాపకులు రవి, డాక్టర్ వెంకటేశ్వర్లు, లిథియా, కవిత, సత్యనా రాయ ఇతో పాటు అంబేద్కర్ గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కమలాపురంటౌన్ :** స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రజలు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

ప్రజాశక్తి- కడప అర్బన్

గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దని మున్సిపల్ కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. శనివారం కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, నగరపాలక సిబ్బందితో కలిసి సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగ అధికారులు సమన్వాయంతో పనిచేసే గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. నగరపాలక సంస్థ గణేష్ ఉత్సవాల నిర్వహణపై టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి గణేష్ విగ్రహాలను ఎక్కడెక్కడ ప్రతిష్టిస్తున్నారు, వాటి వివరాలు ఉండేలా చూసుకోవాల్సిందిగా తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధన ప్రకాంం గణేష్ విగ్రహాలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. గణేష్ విగ్రహాలు పెట్టుకునేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ విభాగ ఫైర్, కార్పొరేషన్ విభాగం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో నోటీసులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకునేవారు రోడ్డు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందులో ఎవరైనాను ప్రభుత్వ ఆస్తులు, రోడ్లను డ్యామేజ్ చేస్తే వాటి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. త్సవాలకు రెండు రోజులు ముందుగానే శానిటేషన్ విభాగ అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అన్నదానం, ప్రసాద వ్యర్థాలను డబ్బుల ద్వారా కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బందికి అందజేసేలా అవగాహన కల్పించాలని శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు.

ప్రభుత్వ కార్యక్రమాల పరిశీలకులుగా ఐఎఎస్ అధికారులు

- కడపకు కెవిఎన్ చక్రధర్ బాబు - అన్నమయ్యకు ఎ.సుర్యకుమారి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జిల్లాల పరిశీలకులుగా ఐఎఎస్ అధికారులను నియమించింది. ఈమేరకు శుక్రవారం రాష్ట్రంలోని 26 జిల్లాలకు సీనియర్ ఐఎఎస్ అధికారుల పేర్లను ఖరారు చేసింది. ఇందులో కడప జిల్లాకు ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐఎఎస్ అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు, అన్నమయ్య జిల్లాకు మహిళ సంక్షేమ అధికారి ఎ.సూర్యకుమారిలను నియమించింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

రేపు ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఫుట్‌బాల్ సీనియర్ పురుషుల, మహిళల జిల్లా జట్టు ఎంపికలు సెప్టెంబర్ 1న నిర్వహించనున్నట్లు కడప జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుధీర్, ఉపాధ్యక్షులు జీవన్ బాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపికలు నిర్వహించే డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్‌కు హాజరు కావాలన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు.









విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు తగవు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు తగవని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దాసరి విజయ్, జి ఏసుదాసు సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం వారు స్థానిక ఎపి జెఇ కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు అంగన్వాడీలు, ఆశాలు వర్కర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ద్వాక్రాలపై వ్యవహరిస్తున్న తీరు బాధాకరం అన్నారు. ఉద్యోగాలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. స్కీం వర్కర్లకు జరుగుతున్న అన్యాయాన్ని సిఐటియు నాయకులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే తమ చేతిలో ఏమీ లేదంటూ బాధ్యత లేని అధికారుల్లాగా సమాధానం చెప్పుతున్నారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు కింది స్థాయి రాజకీయ నాయకులు చిరు ఉద్యోగుల పట్ల కనికరం చూపక పోగా ఒత్తిడి చేయడం ఏంటని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ఇదే అంగన్వాడీలు జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 42 రోజులు అంగన్వాడీలు ధర్నా చేస్తే, జమ్మలమడుగు టిడిపి ఇన్ఛార్జి భూపేష్ ధర్నా సెంటర్ల దగ్గరికి వచ్చి. అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పి పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం శోచనీయమని వాపోయారు. మాట ఇచ్చిన భూపేష్ రెడ్డి సమస్యలన్నిటిపై సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ. వినయ్ కుమార్ , స్వామి, మున్నా, పాల్గొన్నారు.

అసందర్భ ప్రేలాపణలు మానుకోవాలి

ప్రజాశక్తి -ఖాజీపేట

వైసిపి పట్ల కూటమి ప్రభుత్వం విష ప్రచారం చేయడం, అసందర్భ ప్రేలాపణలు చేయడం మానుకోవాలని వైసిపి నాయకులు ఆర్.వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దుంపలగట్టులో రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి స్వగృహంలో వెంకట సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, వైఇసిప అగ్ర నేతలు, టిడిపి, బిజెపి, జనసేన కూటమిలోకి వలసలు వెళ్తున్నారని, కూటమి నేతలు అసందర్భ ప్రేలాపణలు, విష ప్రచారాలు చేయడం తగదన్నారు. వై.ఎస్. జగన్ ఎక్కడకు వెళ్లినా జనం ప్రభంజనంలా తరలి వస్తూ బ్రహ్మ రథం పడుతున్నారని పేర్కొన్నారు. గ్లోబల్స్ ప్రచారాలతో వాటిని అడ్డు కోవడం పచ్చ మీడియా కు సాధ్యమా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి నాయకులు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

జ్యోత్స్నను అభినందించిన ఆర్ఐఒ

ప్రజాశక్తి -చక్రాయపేట

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరూప పోటీల్లో తృతీయ బహుమతి పొంది మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతుల మీదుగా బహుమతి అందుకున్న విద్యార్థి జ్యోత్స్నను శుక్రవారం ఇంటర్ వృత్తి విద్యాధికారి వెంకటసుబ్బయ్య అభినందించారు. శుక్రవారం ఆయన ఇంటర్ ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షేక్. రంతు బాషా , కళాశాల అధ్యాపకులతో కళాశాల అభివృద్ధి, విద్యార్థుల పరీక్ష ఫలితాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం, అధ్యాపకులందరూ విధి నిర్వహణలో బాధ్యతలు వహించాలని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవ త్సరానికి సంబంధించి అధ్యాపకులందరికీ పలు కీలక సూచనలు ,సలహాలు ఇచ్చారు. అనంతరం మొదటి సంవత్సరం ఎంపిసి విద్యార్థి జ్యోత్స్నను అభిందించారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ప్రజాశక్తి - చాపాడు : మండల పరిధిలోని రాజుపాలెం గ్రామం వద్ద పెన్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలించకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మైదుకూరు రూరల్ సిఐ జె శివశంకర్, ఎస్ఐ చిన్న పెద్దయ్య చర్యలు చేపట్టి ట్రాక్టర్లు నదిలోకి వెళ్లకుండా గుంతలు తవ్వించారు. ట్రాక్టర్లు నదిలోకి వెళ్లే మార్గాలలో కాలువలను ఏర్పాటు చేసి వాహనాలు వెళ్లకుండా ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇసుక అవసరమైన వారు రెవెన్యూ సిబ్బందితో అనుమతి పొంది ఇసుక తీసుకుపోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్వారీలు వద్ద మాత్రమే ఇసుకను పొందాల్సి ఉంటుందన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు.

ఎఎస్పిగా జమ్మలమడుగు డిఎస్పి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు డిఎస్పిగా విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ పీరా ఎఎస్పిగా (అడిషనల్ఎస్పి) ఉగ్యోన్నతి పొందారు. ఆయన ఈనెల 4న డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 18 నుంచి సెలవులో ఉండగా ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.


గండి క్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న తెలుగు యువత నాయకులు

గండి క్షేత్రానికి తెలుగు యువత నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి- చక్రాయపేట : మండల పరిధిలోని బాలతిమ్మయ్యగారిపల్లె నుంచి గండి క్షేత్రం వరకు తెలుగుదేశం యువత నాయకులు అమరా, కిషోర్, పూర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పాదయాత్ర చేపట్టారు. అదేవిధంగా పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్ఛార్జి బిటెక్ రవి, చక్రాయపేట మండల ఇన్ఛార్జి మహేశ్వర్ రెడ్డి ఉన్నత పదవులకు వెళ్లి పులివెందుల నియోజకవర్గం ప్రజానీకానికి, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అండదండలుగా ఉండాలని ఆకాక్షించారు. చక్రాయపేట మండలం వెనకబడి ఉందని, పార్టీని నమ్ముకున్న రైతులకు, ప్రజలకు చేదోడుగా ఉండేందుకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని బాల తిమ్మయ్య గారి పల్లి నుంచి గండి క్షేత్రం వరకు వర్షాన్ని లెక్కచేయకుండా పాదయాత్ర కనసాగించామని వారు చెప్పారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

చిత్తూరు జిల్లా జెసి విద్యాధరి

ప్రజాశక్తి - వేంపల్లె

భవిష్యత్తులో గమ్యస్థానానికి చేరుకోవాలంటే ప్రతి విద్యార్థిలో లక్ష్యం అనేది ఉండాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. ఆర్జెయుకెటి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్ఐటి క్యాంపస్ను పూర్వ విద్యార్థినైన చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి సందర్శించారు. విద్యార్థులతో యుపిఎస్ సి సెషన్ కోసం ఇంటరాక్టివ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి స్థాపించిన ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోనే 2008 బ్యాచ్లో ఇసిఇ విద్యను అభ్యసించినట్లు చెప్పారు. 2021 యుపిఎస్లో 221 ర్యాంకు సాధించడం వల్ల ఉన్నత స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. విద్యార్థుల్లో అకుంఠిత దీక్ష అనేది తప్పకుండా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారి హోదాలో తాను విద్యను అభ్యసించిన ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చెడు అలవాట్లుపై దృష్టి పెట్టకుండా విద్య వైపునే విద్యార్థులు దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ అనేది ముఖ్యం అన్నారు. ప్రతి విద్యార్థుల్లో ఒక్కొక్క లక్ష్యం అనేది పెట్టుకొని ముందుకు సాగాలని కోరారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు జాయింట్ కలెక్టర్ హోదాలో పూర్వ విద్యార్థి విద్యాధరి విచ్చేయడంతో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ రత్నకుమారితో పాటు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చిత్తూరు జిల్లా జెసి విద్యాధరి

ట్రిపుల్ఐటిలపై ప్రభుత్వం దృష్టి సారించాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

గ్రామీణ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటిలు దీనస్థితిలో ఉన్నాయని, వాటిపై ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దృష్టి సారిం చాలని పిసిసి మీడియా చైర్మెన్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ట్రిపుల్ ఐటిలు కళ కళ లాడేవని, నేడు వెలవెల పోతున్నాయని వాపోయారు. గ్రామీ ణ ప్రాంతాలలో ఉండే ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల తో కూడిన ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో 2008లో కాంగ్రెస్ ప్రభు త్వం ట్రిపుల్ ఐటి లను స్థాపించిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నిధుల కొరత ఉండేది కాదన్నారు. మంచి ఫ్యాకల్టీ వుండేదని అందులో సీట్లకు విపరీ తమైన పోటీ ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం నిధులు, ఫ్యాకల్టీ కొరతతో ట్రిపుల్ ఐటిలు సతమతం అవుతున్నట్లు చెప్పారు. వీటికి తోడు అపరి శుభ్రత, నాసిరకం ఆహారం విద్యార్థులకు అందుతున్నట్లు వాపోయారు. ఇటీవల నూజివీడు ట్రిపుల్ ఐటిలో కలుషిత ఆహారం కారణంగా దాదాపు వెయ్యి మంది విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల పాలు కావడం శోచనీయం అన్నారు. డైరెక్టర్లు పర్యవేక్షణ సరిగా లేక పోవడంతో ట్రిపుల్ ఐటి లలో తరచుగా ఆత్మహత్యలు జరుగుతుండడం బాధకరమని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఐటిల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. వృత్తి విద్యా కళాశాలల్లో ర్యాగింగ్ పెను భూతంలా తయారు కావడం శోచనీయమని, కాబట్టి ర్యాగింగ్ను అరికట్టేందుకు అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలోని కలికిరి జెఎన్టియు కళాశాలలో బిటెక్ 2వ సంవత్సరంలో చేరిన కడప జిల్లా, మైదుకూరు మండలానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే విద్యార్థి సీనియర్లు ర్యాగింగ్ కారణంగా పురుగుల మందు తాగి చనిపోవడం బాధాకరమని చెప్పారు. ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు అర్ధాంతరంగా ముగియడం విషాదకరం అన్నారు. ర్యాగింగ్ నివారణకు ప్రభుత్వం, కాలేజి యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న తులసిరెడ్డి

అన్ని దానాల్లో నేత్రదానం గొప్పది

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

అన్ని దానాల కంటే నేత్రదానం గొప్పది అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. 3 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థినులకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కంటికి గాయం లేదా ఏదైనా కారణం చేతనో చూపు కోల్పోయి చీకటి జీవితం అనుభ విస్తున్న అంధులకు చూపు ఇచ్చి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే అవకాశాలన్ని కల్పించాలన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరు నేత్రదానం చేసేందుకు అంగీకార ప్రతిజ్ఞ పత్రాల ద్వారా అంగీకారం తెలియజేయవచ్చు అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ఈ నేత్రదానం అని దీని పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం చేసేందుకు పేర్లు నమోదు చేసుకోవచ్చు అన్నారు. కుటుంబంలో లేదా సన్నిహితులు మరణించిన అనంతరం నేత్రదానం చేయాలనుకునేవారు 9966509364 లేదా 7093204537కు సమాచారం ఇవ్వడంతో పాటు మృతదేహం ఉంచిన గదిలో ఫ్యాన్ ఆఫ్ చేయడం, కళ్ళు మూయడం, కళ్ళపై తడి గుడ్డ వేసి పెట్టాలని, అలా పెట్టడం ద్వారా నేత్రాలలోని తేమ ఆరి పోకుండా ఉంటా యన్నారు. కార్యక్రమంలో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, కళాశాల ఎన్ఎస్ఎస్ కో - ఆర్డినేటర్ శ్రీనీత, వైస్ ప్రిన్సిపల్ సుదీర, బాల నారాయణ, షిప్ కో -ఆర్డినేటర్ డాక్టర్ విజయలక్ష్మి, వాణి పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రవీంద్రరెడ్డి

విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కడప, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా హై స్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలల ఉన్నత పాఠశాల కడపలో పోటీలు నిర్వహించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్.రవిబాబు, డిప్యూటీ డిఇఒ రాజగోపాల్ రెడ్డి, ఎంఇఒ గంగిరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియా రాణి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, వైద్య శాఖా సిబ్బంది పర్యవేక్షించారు. విజేతలను ప్రకటించారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు సెప్టెంబర్ 6న విజయవాడలో హాజరు కావలసి ఉంటుంది. ప్రథమ బహుమతి రూ. 5వేలు, రెండవ బహుమతి రూ.4వేలు, తృతీయా బహుమతి రూ.3వేలు అందజేస్తారు. విజేతలందరికీ ప్రశంస పత్రాలు, నగదు బహుమతి అధికారుల చేతుల మీదుగా అందజేస్తారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో (క్యాష్ ప్రైజ్) వారి సొంత బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ హెచ్ఐవి అవగాహనలో ప్రతిఒక విద్యార్థి బాధ్యత వహించి జాగ్రతలు పాటిస్తే హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిం చవచ్చని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ హెచ్ఐవి నియం త్రణలో వైద్య శాఖా వివిధ రకాలైన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి అసిస్టెంట్ అప్రోజ్, ప్రోగ్రాం అసిస్టెంట్ సాధిక్ పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవా సంస్థ సభ్యులుగా జానమద్ది విజయభాస్కర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులుగా జానమద్ది విజయభాస్కర్ను నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయ విభాగం కార్యదర్శి సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాశ్వతలోక్ అదాలత్ సభ్యులుగా ఐదు సంవత్సరాల పాటు కొనసాగి పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించారని తెలిపారు. 2021లో సభ్యులుగా ఉద్యోగ విరమణ చేశారని పేర్కొన్నారు. సేవలను గుర్తించిన ప్రభుత్వం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులుగా నియమించారని తెలిపారు. ఈ పదవిలో రెండు సంవత్సరాలకు కొనసాగుతారని పేర్కొన్నారు. విజయ భాస్కర్ నియామకం పట్ల పలువురు హర్షం తెలిపారు.

పేరు మార్పు

అగ్రణలప్ప శ్రీనివాసులు, తండ్రి అగ్రణలప్ప కుళ్ళాయప్ప, హెచ్నెం.3-37, తిమ్మంపల్లి (వి& పో) యల్లనూర్ (మం), అనంతపురం జిల్లా, ఏ.పి.-515465 అను నేను మా కుమారుడు పేరును గతంలో **ఆగ్రణలప్ప వెంకట భువనేశ్వర్** అని నమోదు చేయించడం జరిగింది. కానీ ఇప్పుడు అతని పేరును **ఆగ్రణలప్ప జిగ్నేష్** అని మార్చాము. ఇక మీదట అన్ని రికార్డులలో ఇదే పేరు నమోదు చేయించడం జరుగుతుంది.

విద్యుత్ తీగలను సరిచేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలోని ఆయా వార్డులలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కాపు వీధిలో కిందికి వేలాడిన విద్యుత్ తీగలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చాలా వార్డులలో కాపు వీధి, గంగమ్మ దేవాలయం, నెహ్రూనగర్, ఎస్సిజి క్వార్టర్స్ వార్డులలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు. కాపు వీధిలో స్కూల్స్, కళాశాల విద్యార్థులు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అన్నారు. మొన్న కడపలో కూడా విద్యుత్ తీగలు తగిలి విద్యార్థులకు ప్రమాదం జరిగిన సంఘటన ఉందని చెప్పారు. అధికారులు స్పందించకపోతే అదే రీతిలో ప్రమాదం పొంచివుందన్నారు. ఏదైనా ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కొనాలని లేకుంటే ప్రమాదం చోటుచేసుకుంటుందని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు పట్టణంలో వార్డులలో తనిఖీలు నిర్వహించి ప్రమదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయలని, లేకపోతే భవిష్యత్లో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇషాక్, సూరి, రాఘవ పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను చూపుతున్న నాయకులు

అంతరిస్తున్న జీవరాసులను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

అంతరించిపోతున్న వృక్ష, పక్షి, పక్షి జాతి, జీవరాలసులను సంరక్షించుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ రామాంజులరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఏడాదిలో మండల స్థాయి ప్లాన్లో నీటి సంరక్షణ పనులు, ఉమ్మడి భూముల్లో పచ్చనదం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసి అన్ననాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పతకం ద్వారా పండ్లతోటలు పెంచుకుని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ భూముల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుకోవాలని కోరారు. ఎఫ్ఇఎస్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఎక్కడెక్కడ గ్రామ స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి కోసం సమితి ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు వై కొండారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో నూతనంగా వెలసిన గంగమ్మ తల్లి ఆలయ రెండవ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచి భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లిని పూజించారు. గంగమ్మ తల్లిని అలంకరణ చేసి గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పారదర్శకంగా చెల్లింపులు చేయాలి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

ట్రెజరీ అధికారులు ఉద్యోగులకు పారదర్శకంగా బిల్లుల చెలింపులు చేయాలని మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిఎస్ఎన్రావు, జోనల్ కార్యవర్గ సభ్యులు రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. ట్రెజరీ అధికారుల వైఖరిని ఖండిస్తూ శుక్రవారం ఎపిఎస్ ఆర్టిసి పులివెందుల డిపోలో యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు గేట్ మీటింగ్ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లకు ఈ నెల జీతం కలపకుండా నిలిపి వేసిన నైట్ అవుట్ అలవెన్స్లను ప్రభుత్వ జీవో ప్రకారం యథావిధిగా పునరుద్ధరింపజేయాలని కోరారు. ఉద్యోగులకు అన్ని రకాల అరియర్స్, సిల్ లీవులకు వేతనాలు, ఇంక్రిమెంట్లు, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాలని బకాయిలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు

O.S.No. 215/2023

గాధంశెట్టి పద్మావతమ్మ, 55 సం॥లు, W/o గాధంశెట్టి నరసింహులు, హిందు, గృహిణి, R/o.D.No.3/1148, YMR కాలని, ప్రొద్దుటూరు టౌన్ అండ్ మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. ...వాది

Vs

పల్లపోతుల సత్యనారాయణశెట్టి అలియాస్ సతీష్, 57 సం॥లు, S/o పల్లపోతుల శ్రీనివాసులుశెట్టి, హిందు, వ్యాపారం, R/o.D.No.18/339, రంగయ్య గారివీధి, ప్రొద్దుటూరు టవున్ అండ్ మండలం- 516360, వైఎస్ఆర్ కడప జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి సమను

పై వాది నీపైన దావా మొత్తం Rs.1,49,940-00Ps రాబట్టుట నిమిత్తం పై దావా దాఖలు చేశాడు. కాబట్టి నీవు 20.09.2024వ తేదీన ఉ॥10.30 గం॥లకు పై కోర్టు నందు హాజరయ్యి నీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట పై దావా నీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది:20.09.2024

//కోర్టు ఉత్తర్వు మేరకు//

వి.రమేష్ బాబు
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

PUBLIC NOTICE

Under the instruction of our client namely Shaik Allah Mohammad Bakshi S/o Late Shaik Jamal Vali Door No.8/1-1, R.T.P.P Road, Muddanur (Town & Mandal) the following Public notice is given through paper publication.
My client was granted a valid Mining Lease for mining of QURTZITE (SILICA SAND) mineral over an extent of 112.80 Acres in survey No.425 of Chintakunta Village, Muddanur Mandal, Kadapa Dist A.P by the Secretary to Govt. of A.P Industries & Commerce Department (Miii) Hyderabad Vide G.O.Ms No.156 dated 19-07-2004, The Assistant Director of Mines & Geology Yerraguntla under proceedings No.2017/M3/2004 dated 28-08-2004 for a period of 20 years.
On 06-01-2016 one Koripalli Raghava Rao resident of 401 Tranquil towers, white field, kondapur, Hyderabad, entered in to an Raising contract of mutual agreement with my client, with 28 terms and conditions, for the extraction of Quartzite mineral in 52 Acres only out of 112.80 acres of leased area, up to the tenure of mining lease period i.e, 28-08-2024. But the said koripalli Raghava Rao failed in the fulfillment of the terms and conditions of the agreement. Due to which my client faced a huge loss.
Accordingly, the agreement entered in between my client and koripalli Raghava Rao has completed the tenure and ended on the date of 28-08-2024. Hence the agreement entered in between my client Shaik Allah Mohammad Bakshi and koripalli Raghava Rao has been deemed to be cancelled and all commitments and obligations thereunder have been terminated.

C.SUBBAREDDY
Advocate, Jammalamadugu.

PUBLIC NOTICE

Under the instruction of our client namely Shaik Allah Mohammad Bakshi S/o Late Shaik Jamal Vali Door No.8/1-1, R.T.P.P Road, Muddanur (Town & Mandal) the following Public notice is given through paper publication.
My client was granted a valid Mining Lease for mining of QURTZITE (SILICA SAND) mineral over an extent of 112.80 Acres in survey No.425 of Chintakunta Village, Muddanur Mandal, Kadapa Dist A.P by the Secretary to Govt. of A.P Industries & Commerce Department (Miii) Hyderabad Vide G.O.Ms No.156 dated 19-07-2004, The Assistant Director of Mines & Geology Yerraguntla under proceedings No.2017/M3/2004 dated 28-08-2004 for a period of 20 years.
On 06-01-2016 one E.Lokeswara S/o Muni venkatappa, Kurral mines and minerals resources private limited resident of 43-17-307, Flat No.401, venkata rajan nagar, vishakapatnam entered in to an Raising contract of mutual agreement with my client, with 28 terms and conditions, for the extraction of Quartzite mineral in 60 Acres only out of 112.80 acres of leased area, up to the tenure of mining lease period i.e, 28-08-2024. But the said E.Lokeswara failed in the fulfillment of the terms and conditions of the agreement. Due to which my client faced a huge loss.
Accordingly, the agreement entered in between my client and E.Lokeswara has completed the tenure and ended on the date of 28-08-2024. Hence the agreement entered in between my client Shaik Allah Mohammad Bakshi and E.Lokeswara has been deemed to be cancelled and all the commitments and obligations thereunder have been terminated.

C.SUBBAREDDY
Advocate, Jammalamadugu.

రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రొద్దుటూరు

I.P.No. 71/2022

Levaka Venkata Maheswara Reddy, Alias Maheswara Reddy, 50 years, S/o Levaka Gangi Reddy, Hindu, Contractor, Native of Chinna Dadluru Village, Yerraguntla Mandal, YSR District, R/o. D.No.26/952-2, Mittamandi Street, Proddaturu Town and Mandal-516360, YSR District, A.P.
...Petitioner(Creditor)

Vs

1. Kanchukatla Venkata Subbaiah, 46 Years,S/o Late Kanchukatla Subbanna, Hindu, Contractor, Presently R/o.D.No. 7/229-A, Krishna Nagar, Kalamalla Village, V.V.Reddy Nagar Post 516 312, Yerraguntla Mandal, YSR District at Present R/o.D.No.1-7, Denepalle Village, and Post-516 380, Muddanur Mandal, YSR Kadapa District.
2. Saviti Venkata Siva, 42 Years, S/o Late Salute Venkata Subbaiah, Hindu, Cultivation, R/o D.No.4-49, Thippireddypalle Post and Village, Chapadu Mandal-516355, YSR Kadapa District.
...Respondents

NOTICE To R1

పై పిటీషనరు R1 అయిన నిన్ను Insolvent గా డిక్లేర్ చేసి నీవు R2కు వ్రాయంచి ఇచ్చిన 13.09.2022 తేదీ నాటిDoc.No.12901/2022 of SRO, ప్రొద్దుటూరుగా గల విక్రయ దస్తావేజును రద్దుపరచి నీకు చెందిన పిటిషన్ 'B' షెడ్యూలు పై ప్రాపర్టీని ఆఫీషియల్ రీసీవర్, కడప స్వాధీనం చేయమని కోరుచు పై కోర్టు నందు పై I.P. పిటిషన్ చేశారు. కాబట్టి నీవు 06.09.2024వ తేదీన పై కోర్టు నందు ఉ.10.30లకు హాజరయ్యి నీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.లేనంతట పై పిటిషన్ నీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది:06.09.2024

//By Order of Court//

వి.రమేష్బాబు
అడ్వకేట్, ప్రొద్దుటూరు.